

# ధనికులు మరింత ధనికులయ్యేరు

గత ఇరవై రెండేళ్ళుగా రామయ్య సేఠ్ పన్నాలాల్ దగ్గర గుమాస్తాగా పని చేస్తున్నాడు. రామయ్య ఇరవై ఏళ్ళ కొడుకు వెంకటేశంకు కాలేజీ చదువుకు డబ్బును వందకు నెలకు అయిదు రూపాయల కన్షషన్ వడ్డీకి ఇచ్చి ఆదుకున్నవాడు సేఠ్ పన్నాలాలే. రామయ్య కులం ప్రకారం ముందు పడ్డ జాతివాడు. పాపం ఇంట్లో ఒక్కో పూట ఈ ఇరవై రెండేళ్ళ సర్వీసులో వచ్చే మూడు వందల రూపాయలతో నలుగురు పిల్లలతో—పొయ్యిలో పిల్లి లేవదు. ఇద్దరాడ పిల్లల పెళ్ళిళ్ళుచేసి పదివేల రూపాయల బాకీలు చేసేడు అడ్డమైన వడ్డీలతో. చివరకు సేఠ్ పన్నాలాలే కనికరించి గ్రాడ్యుయేటు వెంకటేశంకు తన తండ్రి పేర కట్టించిన ప్రైవేటు కాలేజీలో యల్డీసీ వేయించేడు. వెంకటేశం సంతకం పెట్టేది మూడొందల రూపాయలకైనా, కాలేజీ నష్టంతో నడుస్తోంది గనుక నూటయాభైనే ఇస్తారు. ఆ కాలేజీలో అందరికీ జీతాలు అదేపద్ధతి.

వెంకటేశం వయసువాడే సేఠ్ పన్నాలాల్‌కు కూడా ఒక కొడుకు వున్నాడు. 'మున్నా' అని అంతా పిలుస్తారు గాని, అతడికి స్కూల్లో పేరు కిషన్‌లాల్. పదో తరగతి రెండు సార్లు పోయింది. వాళ్ళ ఫ్రెండ్సుతో బ్లూ సినిమాలు చూసేడు, యల్. యస్. డి. వేసుకున్నాడు, స్పానిష్ స్పైడర్ హాడేడు. డబ్బున్న వాళ్ళ పిల్లవాడు చెయ్యాల్సినవన్నీ చేయక తప్పలేదు. కార్లు ర్యాష్‌గా తోలడం, తప్పతాగడం, ఒకటీ రెండు రేప్‌లూ అతగాడి చిట్టాలో వ్రాసుకోవచ్చు. ఈ దేశంలో డబ్బున్నవాళ్ళ పిల్లలు చెయ్యాల్సిన ఇవన్నీ కిషన్‌లాల్ చేసినా— తండ్రిగా తన మర్యాదను కాపాడు

కోవాలన్న ధర్మం ప్రకారం సేఠ్ పన్నాలాల్ ఎప్పుడూ ఇటువంటివి ఎవరన్నా చెబుతున్నా విని–విననట్టు వూరుకునేవాడు.

ఒక రాష్ట్ర ప్రభుత్వం స్కూటర్లు తయారు చేస్తోంది. దానికి డీలరుషిప్ ఫారమ్ తెప్పించి పన్నాలాల్ సేఠ్ – కిషన్‌లాల్‌ను సంతకం చేయమన్నాడు.

"నువ్వు ఎక్కడబడితే అక్కడ సంతకం చేయమంటే విషయమేమిటో నాకు తెలియకుండా నేను చెయ్యను" అని గట్టిగానే అన్నాడు కిషన్ సేఠ్.

పన్నాలాల్ లోపలికి తీసికెళ్ళి విషయమంతా కిషన్ సేఠ్‌కు చెప్పాడు.

"మరి ఆ మాట ముందే చెప్పొద్దా" అని సంతకం పెట్టేడు కిషన్.

డీలరుషిప్పు కిషన్ పేరగల మోడరన్ ఏజన్సీస్‌కు వచ్చింది. ఇంకో నాలుగయిదు నెలల్లో స్కూటరు తయారీ ప్రారంభ మవుతుంది.

ఒక అడ్వర్టయిజింగ్ ఏజన్సీని పిలిపించి పూర్తిపేజీల అడ్వర్టయిజుమెంటును రెండ్రోజులు చేసేరు.

పలానా మోడలు స్కూటరు. అయిదు వొందలు మోడరన్ ఏజన్సీస్‌పేర పోస్టాపీసు సేవింగ్స్ బ్యాంకు అక్కౌంటు తెరచి ప్యాసుబుక్కు ఇస్తూ పంపాలి. వచ్చిన అప్లికేషన్లు లాటరీలో తీయబడతాయి. వరుసగా స్కూటర్లు ఇవ్వబడతాయి.

"నాన్నా, నెలకిన్నిచొప్పున అని వేద్దాం" అన్నాడు కిషన్ సేఠ్.

"నెలకు యాభై స్కూటర్ల చొప్పున అని తెలిస్తే అయిదు వందలతో రిజిష్టరు చేసుకుని లాటరీలో వెనక్కుపోతే సంవత్సరాలు ఆగాల్సి వస్తుందని ఎవడూ కట్టడురా. ఆ విషయాన్ని తెలియపర్చడం వ్యాపారలక్షణం కాదు" అన్నాడు పన్నాలాల్ సేఠ్.

"అవునునాన్నా" అని వొప్పేసుకున్నాడు కిషన్.

నిరుద్యోగుల అప్లికేషన్ల లాగానే, ఆరువేల అప్లికేషన్లు వచ్చాయి. మూడు లక్షల రూపాయలకు సరిపడా పాస్ బుక్‌లు వచ్చాయి. మోడరన్ ఏజన్సీస్‌పేర.

లాటరీ వేసేరు. ఆరువేల ముప్పైఒకటోవాడు ఆఖరివాడు అతనికి తొమ్మిదేళ్ళకు స్కూటరు వస్తుంది. అయిదు వందలు తీసుకోవడమా మానేయడమా అని మీమాంసలో పడుతున్నాడు వెయ్యితర్వాత ప్రతివాడూ.

"మాకు ఇది సమ్మతమే– అన్న అఫిడవిట్‌ను తయారుచేసి పంపండిరా అందరికీ. సంతకాలయివస్తేమేలు" అన్నాడు పెద్ద సేఠ్.

"అందుకు వొప్పుకునే కట్టారు కదా నాన్నా" అన్నాడు తెలివితక్కువగా చిన్న సేఠ్.

అయినా అఫిడవిట్ నమూనా పంపించి అయిదు రూపాయల స్టాంపుపైన సంతకం చేసి ఇన్నిరోజుల్లో పంపాలని ఆదేశం ఇచ్చేరు. ఒక్కటి బీరుపోకుండా అన్నీ వచ్చేయి. ఎవరిమటుకు వాళ్ళకే ఆ సిటీలో స్కూటరు కావాలాయె. పొద్దున్న తిండి తిని ఆఫీసుకెళ్ళి సాయంత్రం ఇంటికి తిరిగి రావడానికి ఆయా కాలనీలకు దంచనుగా బస్సులున్నా అయిదువేల ముప్పై ఆరుగురికి కావాలాయె. వాళ్ళేదోకాలక్షేపంకు ఉద్యోగం చేస్తూ, అన్నదమ్ముల వాటాల్లో వచ్చిన భూమిపైన ఏటావచ్చే ఆ వేలన్నీ ఎలా తమ సుఖాలకి ఉపయోగించుకోవాలి?

సేఠ్ పన్నాలాల్ ఆ ప్యాస్‌బుక్స్ నన్నిం

టీసీ తన బంధువు సేఠ్ చప్పాలాల్ దగ్గర తాకట్టుపెట్టి మూడు లక్షల రొఖ్కం బ్యాంకు రేటు వడ్డీమీద తెచ్చుకున్నాడు. ఆ ప్రాంతానికి డీలరుషిప్పుకు లక్ష రూపాయలు ఆకౌంటులో కలిపివేసుకోగా—

"ఈ రెండులక్షలూ ఏంచేద్దాం కిషన్?" అనడిగేడు కొడుకు సలహా కోసం.


"నాన్నా రెండు లక్షలతో ఇరవై లక్షల టరనోవరే సుఖం. మళ్ళీ ఎందులోనో పెట్టే కంటే" అన్నాడు కిషన్ తండ్రి విజ్ఞాన సార్వభౌమత్వాన్ని అంగీకరిస్తూ.

"కిషన్ నీకో విషయం చెప్పాలిరా" అని దగ్గరగా పిల్చి పెద్దసేఠ్. "ఈ రామయ్య చాల నమ్మకస్థుడు. ప్రాణంపోతున్నా ఇప్పటికి అబద్ధం చెప్పడంగానీ, అవిశ్వాసంగా ప్రవర్తించడంగానీ చేయలేదు మంచివాడు కాకపోతే అప్పుల్లో పడ్డాడనుకో. దానికి మనమేం చేయగలం. మనం సంఘ సంస్కర్తలం కాదుగదా! ఆ వెంకటేశాన్ని కాలేజీ నుంచి తీయించేస్తాను. ఆ తర్వాత మళ్ళీ ఉద్యోగానికి తిరుగుతాడు. ఆ నూటయాభై ఇచ్చి వాడిని నీదగ్గర ఉంచుతాను. వాడికి కాస్త ఇంగ్లీషు వ్రాయనూ చదవనూ వచ్చునుకదా. వాడు నీకు బాగా ఉపయోగ పడతాడు" అన్నాడు.

చివరకు ఆ విధంగానే వెంకటేశం కిషన్ దగ్గర మోడరన్ ఏజన్సీలో గుమాస్తాగా చేరవలసి వచ్చింది.

ఇప్పుడు కిషన్ సేఠ్ వెంకటేశం భార్యకు తనదగ్గర స్టెనో ఉద్యోగం ఇచ్చేడు. వెంకటేశంకు పదివేలు బాకీ ఇచ్చేడు. వెంకటేశం భార్య సుందరి పేర కొన్ని వ్యాపార సంస్థల్ని నడుపుతున్నాడు. రామయ్యకు మందులు ఇప్పిస్తున్నాడు.

—శంభు





కొత్తగా కనుగొన్న అద్భుతయంత్రం
(హోమ్ సినీమా ప్రొజెక్టర్)

ఇంట్లోనే కూర్చొనిరంగుల ఫిల్ములలో నృత్యాలు, నటనా సన్నివేశాలు తిలకించండి. విద్యుచ్ఛక్తి గాని, బ్యాటరీతోగాని పనిచేసే ఈ సినీమా ప్రొజెక్టర్ ఖరీదు 30 రూపాయలు మాత్రమే. పోస్టేజి ఖర్చులు రూ.7-50 పై. అదనం. జర్మన్ మోడల్ (సూపర్) ధర 45 రూపాయలు. పోస్టేజి ఎనిమిదిన్నర. రిఫైన్డ్ స్క్రీన్ 5రూపాయలు. ఈ ప్రొజెక్టర్లలో 35 మిల్లీమీటర్ల ఫిలిం ఉపయోగించవచ్చు. ప్రొజెక్టర్‌తోపాటు 25 గజాల నిడివిగల ఫిలిం, ప్రొజెక్టర్‌ను ఉపయోగించే పద్ధతిని తెలిపే పుస్తకం ఉచితంగా లభిస్తుంది. అదనంగా ఫిలిం 25 పై॥కు గజం.

ఆరుషాట్ల పిస్తోలు
(లైసెన్సు అవసరంలేదు)

రష్యన్ మోడల్ ఆటోమేటిక్ పిస్తోలుతో దొంగలు, క్రూరమృగాల బారినుండి ఆత్మరక్షణ చేసుకోండి. డ్రామానటులు, సర్కస్‌వారికి కూడా మిక్కిలి ఉపయోగకరం. పిస్తోలుతో పాటు వంద తూటాలు ఉచితం. నెం. 555 పిస్తోలు ధర రూ. 14-50. డీలక్స్ (నెం. 777) ఖరీదు రూ. 24. బెల్టుతో క్రోమ్ లెదర్ కేసు (సూపర్) రూ. 10. ఎక్స్ట్రా తూటాలు నూటికి 2 రూపాయలు. పోస్టేజి అదనము. ఇంగ్లీషు, లేదా హిందీలో వ్రాయండి.



Vijay Agencies
Chhapeti, Aligara (U. P.)